జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | 24 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 3

## టీజీ సెట్ పరిక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



*భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి :*

నవభారత్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో నిర్వహించిన టీ జీ సెట్ పరీక్ష కేంద్రాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి ప్రవేశాలకు సంబంధించి 6, 7, 8, 9 తరగతులకు సంబంధించి బ్యాక్ లాక్స్ కొరకు ఆదివారం పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోన్న సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, గురుకుల విద్యాలయ సంస్థల్లో ప్రవేశాల కోసం 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పరీక్ష నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష కేంద్రంలోని అన్ని తరగతులను పరిశీలించి, విద్యార్థులు పరీక్ష రాసే విధానాన్ని గమనించారు. విద్యార్థులకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని పరీక్షకు హాజరయ్య విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రానికి 460 మంది విద్యార్థులు కేటాయించగా అందులో 444 మంది విద్యార్థులు హాజరయ్యారని అధికారులు కలెక్టర్ కు తెలియజేశారు.








# అథ్లెటిక్స్ అదుర్స్..



● కోల్ ఇండియా స్థాయిలో అథ్లెటిక్స్ పోటీలు ● ఆతిథ్యం ఇచ్చిన సింగరేణి ● పాల్గొన్న 9 బొగ్గు కంపెనీలు ● 38 విభాగాలు, 284 మంది క్రీడాకారులు ● ఎంసిఎల్ అత్యుత్తమ ప్రదర్శన ● సైక్లింగ్, ఆర్చరీలో రాణించిన సింగరేణి ● మొత్తంగా మహిళలకే ఎక్కువ మెడల్స్ ● సింగరేణి సమర్థవంతమైన నిర్వహణ ప్రణాళిక ● కర్త, కర్మ, క్రియ లా వ్యవహరించిన జీఎం కవితా నాయుడు ● ఆతిథ్యం పై ప్రశంసలు కురిపించిన క్రీడాకారులు

*భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23, (ప్రజా జ్యోతి ):*

ప్రభుత్వ రంగ బొగ్గు తవ్వకాల సంస్థలకు కోల్ ఇండియా స్థాయిలో జరిగిన అథ్లెటిక్స్ కార్యక్రమాలు అదుర్స్ అనిపించాయి. అథ్లెటిక్స్ పోటీలకు ఈ ఏడాది ఆతిథ్యం ఇచ్చిన సింగరేణి ప్రతి క్రీడాకారుల మనసు గెలుచుకునేలా తన బాధ్యతను నిర్వర్తించింది. ప్రధానంగా క్రీడాకారులకు సౌకర్యాలు, సదుపాయాలు, ప్రోత్సాహకాలు, సురక్షితమైన మిగతా 2 లో...






## జిల్లా అధ్యక్షుల వైఫల్యమే... 2 లో..

# బిజెపికి శాపం..!?

● జిల్లాలో బిజెపికి గడ్డుకాలం ● జిల్లా అధ్యక్షకుల తీరుతో ఈ దుస్థితి ● లాబీయింగ్ నాయకులకే పట్టం ● అన్ని పార్టీలు ఎస్టీ సామాజిక వర్గానికే అవకాశం ● ఈసారైనా అధిష్టానం తీరు మార్చుకుంటుందా..?

(మొదటి పేజీ తరువాయి...)

వాతావరణన్ని కల్పించడంలో సింగరేణి అధికారులు సఫలీకృతమయ్యారు. దీంతో క్రీడాకారులు చురుకుగా పాల్గొని తమ అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించే అవకాశం ఏర్పడింది. ఈ జాతీయ స్థాయి వేడుకలకు కొత్తగూడెం హరివిల్లుగా వేదికైంది. రెండు రోజులపాటు విద్యుత్ దీపాల అలంకరణతో, పూల తోరణాల పరిమిళాలతో ప్రకాశం స్టేడియం పులకించిపోయింది.

# అథ్లెటిక్స్ అదుర్స్..










### రెండు రోజులు ఉత్కంఠంగా..

బొగ్గు తవ్వకాలలో ప్రావీణ్యం సంపాదించిన దేశంలోని తొమ్మిది ప్రభుత్వ రంగ సంస్థలు ఈ పోటీలలో పాల్గొన్నాయి. రెండు రోజులపాటు నిర్విరామంగా జరిగిన ఈ పోటీలలో అన్ని సంస్థల క్రీడాకారులు చురుగ్గా పాల్గొన్నారు. 9 కంపెనీల నుండి సుమారు 284 (మహిళాలు – 107, పురుషులు – 177) మంది క్రీడాకారులు 38 విభాగాలలో తమ ప్రతిభను చాటారు. ఇందులో ప్రధానంగా ఆర్చరీ, రన్నింగ్, సైకిలింగ్ పోటీలు ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రణాళిక ఆధారంగా, పర్యవేక్షణలో ఎక్కడ.. ఎలాంటి.. సమస్యలు పునరావృతం కాకుండా భద్రత వాతావరణం లో పోటీలు జరిగాయి. ఈ నెల 22, 23వ తారీకులలో జరిగిన ఈ పోటీలు రెండు రోజులపాటు ఉత్కంఠ భరితంగా కొనసాగాయి.

### ఎంసీఎల్ అత్యుత్తమ ప్రదర్శన..

9 కంపెనీలు పాల్గొన్న ఈ పోటీలలో ఎంసీఏ (మహానది కోల్ ఫీల్డ్ లిమిటెడ్) సంస్థ క్రీడాకారులు అత్యుత్తమ ఆటను ప్రదర్శించారు. 38 విభాగాలలో జరుగుతున్న ఈ పోటీలలో 23 బంగారు పతకాలను ఎంసీఎల్ సంస్థ సొంతం చేసుకొని ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచింది. కోల్ ఇండియా వ్యాప్తంగా పురుషుల విభాగంలో 9, మహిళ విభాగంలో 14 బంగారు పతకాలను మహానది కైవసం చేసుకుంది. ఇందులో ప్రధానంగా పురుషుల కంటే మహిళా క్రీడాకారులే ఎక్కువగా మొదటి స్థానంలో నిలిచారు. ప్రతి విభాగంలోనూ ఎంసీఎల్ కంపెనీ క్రీడాకారులు ఇతర సంస్థలకు గట్టి పోటీనిచ్చారు.

### సైక్లింగ్, ఆర్చరీ సింగరేణివే..

అథ్లెటిక్ పోటీలకు ఆతిథ్యమిచ్చిన సింగరేణి, పలు క్రీడలలో తన సత్తాను చాటింది. ఈ అథ్లెటిక్స్ లో ఆకర్షణగా నిలిచిన సైక్లింగ్, ఆర్చరీ విభాగాలలో సింగరేణి క్రీడాకారులు తమకు ఎవరు పోటీ అన్న రీతిలో ప్రదర్శనను చూపించారు. ఈ పోటీలో సింగరేణి కార్మికుడు ఎక్కు పెట్టిన ప్రతి బాణం నాకు అడ్డు ఎవరు అన్న ధీరత్వంతో దూసుకుపోయింది. ప్రతి బాణం 10 మార్కుల కేంద్రబిందువునే ముద్దాడి అఖిల్ విలువిద్య ప్రతిభను చాటి చెప్పింది. సైకిలింగ్ లో తిరుపతిరెడ్డి తన సత్తాను చాటాడు. పోటీ మొదలు అనంతరం చివరిదాకా తన దరిదాపుల్లో కూడా ఏ క్రీడాకారుడు పోటీ లేకుండా దూసుకుపోయాడు. ఐదు కిలోమీటర్ల ప్రయాణంతో సాగిన ఈ పోటీ రెడ్డి శారీరక దృఢత్వానికి నిదర్శనంగా నిలిచింది.

### మహిళ క్రీడాకారుల ఆధిపత్యం..

కోల్ ఇండియా స్థాయిలో జరిగిన అథ్లెటిక్ పోటీలలో పురుషుల కంటే మహిళా క్రీడాకారులే ఆధిపత్యాన్ని చాటారు. ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచిన ఎంసిఎల్ (మహానది కోల్డ్ ఫీల్డ్ లిమిటెడ్) కంపెనీ సంపాదించిన 23 బంగారు పతకాలలో 14 పతకాలు మహిళలవే. ఎస్ఈసిఎల్ సంపాదించిన నాలుగు పతకాలు, సింగరేణి సంపాదించిన ఐదిట్లో 3 మహిళా క్రీడాకారనిలు సంపాదించినవే. వాస్తవానికి తొలినాళ్లలో బొగ్గు తవ్వకాల కంపెనీలలో ఎన్సిడబ్ల్యూవి స్థాయిలో మహిళా ఉద్యోగులకు అవకాశాలు ఉండేవి కావు. క్రమేపి నిబంధనలలో కొన్ని మార్పులు చేయడంతో మహిళా ఉద్యోగుల సంఖ్య పెరుగుతుంది. అయితే పురుషుల కంటే మేమేమీ తక్కువ కాదు అన్న నినాదన్ని ఈ అథ్లెటిక్ పోటీలలో మహిళలు అధిగమించారు. వాళ్లకంటే మేమే ఎక్కువ అన్న రీతిలో తమ ప్రతిభను చాటారు. దీంతో బొగ్గు కంపెనీలలో వచ్చిన ఈ మార్పు మహిళ సాధికారికతను మరింతగా పెంపొందిస్తుందని అభిప్రాయపడుతున్నారు.

### సమర్థవంతమైన ప్రణాళిక..

ఈ పోటీల నిర్వహణలో సింగరేణి పర్సనల్, తదితర విభాగాలు సమర్థవంతమైన ప్రణాళికను అమలు చేసింది. క్రీడాకారులకు ఆతిథ్యం, సౌకర్యాలు, ఆట నిర్వహణలో పారదర్శకతను ఎక్కడ లోపించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించింది. ఈ రెండు రోజులపాటు సమగ్ర పర్యవేక్షణ, వసతులు, క్రీడాకారుల శ్రేయస్సుకు వెనకడుగు వేయకుండా సదుపాయాలు అందించింది. దానితో పాటు గెలుపొందిన ప్రతి క్రీడాకారులకు సత్కారాలు, ప్రోత్సాహకాలు తగిన రీతిలో అందించి వారిలో స్ఫూర్తిని నింపే ప్రయత్నం చేసింది. ముఖ్యంగా సింగరేణి యాజమాన్యం, ఉన్నత అధికారులు ఈ పోటీల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా భావించి దిశా నిర్దేశం చేస్తూ.. సమర్థవంతంగా పూర్తి చేశారు. ఈ వేదికకు కర్త, కర్మ, క్రియలా వ్యవహరించిన (ఐఆర్ & పిఎం) పర్సనల్ జిఎం కవిత నాయుడు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ నిర్వహణలో ఎక్కడ లోపం వాటిల్లకుండా విజయవంతంగా తన కర్తవ్యాన్ని పూర్తి చేశారు. ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి క్రీడాకారులు సైతం సింగరేణి ఆతిథ్యం గురించి సభ వేదికగా ప్రశంసలు కురిపించారు. క్రీడాకారులు పలికిన ఈ పలుకులు.. అతిధుల పట్ల సింగరేణి చూపించే ఆప్యాయతకు ఇదో మైలురాయిలా నిలుస్తుంది.

---

# జిల్లా అధ్యక్షుల వైఫల్యమే.. బిజెపికి శాపం..!?

***భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి):*** వికాసిత్ భారత్ అనే నినాదంతో దేశమంత ప్రకాశిస్తున్న బిజెపి భద్రాది జిల్లాలో బలహీనపడుతోంది. హిందూ తత్వమే తమ అభిమతంగా ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఈ కాషాయ పార్టీ.. దక్షిణ అయోధ్యగా పిలవబడే జిల్లాలో మాత్రం అంతరించిపోతుంది. ఒకే నినాదం, ఒకే ప్రణాళిక, సమిష్టి కృషితో మూడుసార్లు దేశ అధిష్టాన్ని చేజిక్కించుకున్న కమలం.. కొత్తగూడెం కేంద్రంలో మాత్రం కమలిపోతుంది. దీనికి వంద కారణాలు, లక్ష్యసాకులు ఇక్కడి నాయకులు అధిష్టానానికి చెప్పిన అందులో ప్రధానమైనది మాత్రం జిల్లా అధ్యక్షకుని ఎన్నికే. ఇంతకాలం భద్రాద్రి కొత్తగూడెం బిజెపి జిల్లా అధ్యక్షకులుగా వ్యవహరించిన నాయకుల వైఫల్యమే ప్రస్తుతం ఆ పార్టీకి ఇక్కడ శాపంగా మారింది. ప్రతిసారి పార్టీ కోసం కష్టించి పని చేసిన వారిని కాదని లాబీయింగ్ నాయకులకి అధిష్టానం పట్టం కట్టడమే ఈ శాపానికి మొదటి కారణం. అధికులమన్న పేరుతో ఓసారి, నిలకడ లేని నాయకుడికి మరోసారి, చివరిగా పార్టీ సభ్యత్వం కూడా లేని నాయకుడికి నేరుగా జిల్లా అధ్యక్షుడు పదవిని కల్పించి బిజెపి అధిష్టానం వరుసగా కోలుకోలేని తప్పులను చేస్తోంది. దీంతో కేంద్ర, రాష్ట్రాలలో ఈ పార్టీ దూసుకుపోతున్న జిల్లాలో మాత్రం ఒక్క శాతం ఓటును కూడా నమోదు చేయలేక పోతుంది.

### కాలక్రమేన ప్రతికూల ప్రభావం..

వామపక్ష భావజాలాలున్న ఉమ్మడి ఖమ్మంలో బిజెపికి తొలినాళ్లలో ఆదరణ కరువైంది. అయితే ప్రస్తుతం ఆధునిక కాలం మరింత వృద్ధి చెందడంతో ఈ పార్టీపై భిన్నాభిప్రాయాలు మొదలయ్యాయి. అందులోనూ పుష్కర కాలంగా కేంద్రంలో కొనసాగుతున్న బిజెపి దేశ అభివృద్ధిని పరుగులు పెట్టించడం, గ్రామీణ ప్రాంత ప్రజలకు చేరువుగా పథకాలను అమలు పరచడం, హిందూ తత్వాన్ని బలంగా వినిపించడంతో కాలక్రమేనా ఈ భిన్నాభిప్రాయాలు కాస్త ఏకాభిప్రాయాలుగా మారుతోంది. అయితే ఈ పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకోవడంలో ఇక్కడి అధిష్టానం విఫలమవుతుంది. పార్టీ సిద్ధాంతాలను ప్రజలను చేరవేయడం, పథకాల అమలుకు జోరువ తీసుకోవడంలో నాయకులు పూర్తిగా బద్దకిస్తున్నారు. జిల్లాలో సరైన అధిష్టానం, నిర్వహణ లేక కేంద్రం నుండి బిజెపి అందిస్తున్న ఫలాలను గ్రామీణ ప్రాంతాలకు చేరవేయడం, సంబంధాలను కొనసాగించడంలో లోపం ఏర్పడుతుంది. జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన ప్రతి నాయకుడు తమ స్వలాభం కోసమే పనిచేస్తుండడంతో సక్రమమైన స్థానిక నాయకత్వం లోపిస్తుంది. ఈ అంశమే పార్టీకి మరింత నష్టాన్ని చేకూరుస్తుంది.

### నాయకత్వ లోపం..

గతా దశాబ్ద కాలంగా ఇక్కడ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ప్రతి నాయకునిలో నాయకత్వ పటిమలు లోపించింది. ప్రధానంగా పార్టీని ప్రజల దగ్గరకు చేర్చడం, ఆయా మండల, పట్టణ, పంచాయతీ అభ్యర్థుల సమర్థంగా ఎంపిక, స్థానిక సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్నారు. దీంతో ప్రజలు ఆ పట్ల విశ్వాసాన్ని కోల్పోతున్నారు. ముఖ్యంగా గిరిజన జిల్లాగా పెరుగాంచిన భద్రాద్రిలో గత నాయకులు ఎవరు గిరిజనుల పట్ల అంకితభావాన్ని చూపించలేకపోయారు. మొత్తంగా జిల్లాలో ఉన్న ఐదు నియోజకవర్గాలకు గాను నాలుగు అసెంబ్లీ స్థానాలు ఎస్టి కేటగిరికి ప్రతిపాదించినవే. దీన్ని బట్టి చెప్పొచ్చు ఇక్కడ ఆదివాసి, గిరిజనులు ఎంత కీలకమోనని. అయితే బిజెపి అధిష్టానం ప్రతిసారి ఇక్కడ ఎస్టి నాయకులకు కాకుండా ఇతరులకు అవకాశం కల్పించడం కూడా ఆ పార్టీకి ప్రతికూల ప్రభావం చూపే అంశమైంది.

### అన్ని పార్టీలు ఎస్టీలకే మొగ్గు చూపుతోంది..

జిల్లాలో ఆదివాసి, గిరిజన జనాభా ఎక్కువగా ఉండడం, నాలుగు అసెంబ్లీ స్థానాలు ఎస్టీలకే కేటాయించడంతో అన్ని పార్టీలు ఆ సామాజిక వర్గం ఉన్న నాయకులకే జిల్లా అధిష్టానాన్ని కట్టబెడుతోంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి పోదేం. వీరయ్య, బీఆర్ఎస్ కు రేగా. కాంతారావు తెగ సామాజిక వర్గానికి చెందిన నాయకులే. అయితే బిజెపి మాత్రం ఎన్నో ఏళ్ల నుండి ఓసి సామాజిక వర్గానికి చెందిన నాయకులకే పట్టం కడుతోంది. చివరిగా బిసి సామాజిక వర్గానికి చెందిన నాయకునికి ఇచ్చిన.. అతను ఆంధ్రకు సంబంధించిన వ్యక్తి కావడంతో పెద్దగా ఆ ప్రభావం చూపలేకపోయింది. అయితే ఈ నాయకులు ఇతర సామాజిక వర్గ ప్రజలతో ఎక్కువగా తత్సంబంధాలు కొనసాగించలేకపోవడం, పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొనకపోవడంతో కాషాయం జెండా ఇక్కడ పూర్తిగా శూన్య దశకు చేరుకుంది. గత జిల్లా అధ్యక్షుల చిత్ర, విచిత్ర వైఖరితో జిల్లాలో పార్టీ మరింత భూస్థాపితం అయ్యే పరిస్థితులు కనబడుతున్నాయి. ప్రతి అంశంలోనూ ప్రణాళిక బద్ధంగా ఆలోచించే బిజెపి కేంద్ర, రాష్ట్ర అధిష్టానాలు భద్రాద్రి జిల్లా విషయంలో మాత్రం ప్రతిసారి తప్పటడుగులు వేస్తూనే ఉందనీ ఆ పార్టీ కార్యకర్తలు వాపోతున్నారు. అయితే గత కొంతకాలంగా జిల్లా అధ్యక్షకులుగా కొనసాగుతున్న నాయకుల వైఫల్యమే బిజెపికి శాపంగా మారుతున్న తరుణంలో.. ఈసారైనా అధిష్టానం ఆలోచించి సరైన నిర్ణయం తీసుకొని భద్రాద్రి జిల్లాలో కమలాన్ని శాప విముక్తుని చేస్తుందేమో వేచి చూడాలి మరి.

